క్లుప్తంగా

యోగా క్లాసులు ప్రారంభం



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం యోగా క్లాసులను ప్రారంభించారు. ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు యోగా క్లాసులను నిర్వహించారు. ఉచితంగా నిర్వహించే ఈ యోగా క్లాసులకు ఆసక్తిగల వారు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. నిర్వాహకులు సంగారెడ్డి, గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవులు, గంగారెడ్డి, శ్యాంరావు, రాజేందర్, జనార్దన్‌రెడ్డి, సిద్ధిరాములు తదితరులున్నారు.

దోమల నివారణకు ఫాగింగ్



రాజంపేట: ఆర్గోండ గ్రామంలో సోమవారం దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ఫాగింగ్ చేపట్టారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఫాగింగ్ చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా ఇంటి ముందు నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు



లింగంపేట(ఎల్లారెడ్డి): ముంబోజిపేటలో సోమవారం పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న మురికి నీటిని గ్రామ పంచాయితీ కార్మికులతో తొలగింపజేశారు. నిల్వ ఉన్న నీటిని తీసివేశారు. ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. సునీత, అనురాధ, అనిల్, అంగన్‌వాడి టీచర్, గ్రామ పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛందంగా గడ్డిమందు పిచికారీ



బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తబాది గ్రామ పంచాయతీ పరిధిలోగల సంతోష్‌నగర్‌లో ఆదివారం పలువురు యువకులు కలిసి స్వచ్ఛందంగా గడ్డిమందు పిచికారీ చేయించారు. పారిశుధ్య లోపంతో డ్రైనేజీల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల విజృంభనతో ప్రజలు జ్వరాల బారిన పడ్తున్నారు. పంచాయితీ సిబ్బంది దృష్టికి సమస్యను పలుమార్లు తీసుకెళ్లినా పెడచెవిన పెట్టుండటంతో యువకులు ముందుకు వచ్చి గ్రామంలో గడ్డిమందు పిచికారి చేయించారు. యువకులు షావలీఖాన్, నాని, అబ్రార్, గోపాల్, శంకర్, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతిపత్రం అందించారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలను పెంచేలా చర్యలను తీసుకోవాలని వారు విన్నవించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు హసన్, సాయిలు తదితరులున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ల నూతన కార్యవర్గం

మాచారెడ్డి: మండల సబ్‌స్టేషన్ ఆపరేటర్ల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం. నాంపల్లి, మండల అధ్యక్షుడిగా మహేష్, ఉపాధ్యక్షుడిగా టి.స్వామి, సెక్షన్ కార్యదర్శిగా వెంకట్, కోశాధికారిగా బాలేశం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేందర్, సలహాదారులుగా నరేందర్, రాజిరెడ్డి, సెక్షన్ సీనియర్ సలహాదారుగా సునీల్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

సెల్ ఫోన్ అప్పగింత



మాచారెడ్డి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి సోమవారం ఎస్సై అనిల్, బాధితుడికి అందజేశారు. సోమారంపేట గ్రామానికి చెందిన మాలోత్ వసంత్ ఫోన్ పోయిందని ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేయగా ట్రేస్ చేసి అందజేశారు.



జిల్లా కేంద్రంలో ఎస్‌పీఆర్ స్కూల్‌లో కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థుల నృత్యాలు



దోమకొండలో..



జంగంపల్లి శ్రీ కృష్ణమందిరంలో పూజలు



గండిమాసానిపేటలో కోలాటాలాడుతున్న చిన్నారులు



మైలారంలో వేడుకల్లో యువకులు



ఎల్లారెడ్డిలో.. రశ్విత



బీర్కూర్‌లో చిన్నారి



లింగంపేటలో ఉట్టి కొడుతున్న బలరామకృష్ణులు



రాజంపేట సాయిబాబా ఆలయం వద్ద..



మద్నూర్‌లో గోపిక వేషధారణలో..



మైలారంలో కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఉన్న ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక యువకులు, చిన్నారులు పోటీపడి మరీ ఉట్టిని కొట్టారు. ఆయా గ్రామాల వీడీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు ఏర్పాటు చేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు.. గోపిక, రాధ, కృష్ణుడి వేషధారణలో అలరించారు. పలుచోట్ల కోలాటాలు ఆడారు.

– సాక్షి నెట్‌వర్క్



నెమ్లిలో గోపికలతో చిన్నికృష్ణుడు



బీబీపేట సంస్కార్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



తాండూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



బాన్సువాడ వాసవీ స్కూల్‌లో..



బూర్గుల్ అంగన్‌వాడీ కేంద్రంలో..



రాజంపేట అంగన్‌వాడీ కేంద్రంలో..



పెద్దకొడప్‌గల్‌లో..



గోపిక, శ్రీకృష్ణ వేషధారణలో కొత్తబాది కేజీబీవీ విద్యార్థినులు



లింగంపేట: గోపికలు, చిన్నికృష్ణులు



జంగంపల్లిలో ..



నర్వలో.. దేవాన్ష్



కామారెడ్డిటౌన్: సరస్వతి శిశుమందిర్‌లో బహుమతులతో చిన్నారులు

భూంపల్లిలో వైద్య శిబిరం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): భూంపల్లిలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు చాలా మంది విష జ్వరాలతో బాధ పడుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు డెంగీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. దీంతో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఆస్మా, సీహెచ్‌వో నాగరాజు, ఎంపీడీవో సంతోష్ కుమార్, డీఎల్‌పీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు

పలు అభివృద్ధి పనుల పరిశీలన

గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని బుగ్గగండి, జువ్వాడి శివారుల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు సోమవారం పర్యటించారు. బుగ్గగండిలో కొంతకాలంగా కొనసాగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. రోడ్డు పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జువ్వాడి శివారులో ట్రాక్టర్‌పై వెళ్లి స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రానికి స్టేడియం మంజూరైందన్నారు. అనువైన స్థలాన్ని ఎంపిక చేసి స్పోర్ట్స్ అథార్టీ శాఖకు అప్పగిస్తే వారు నిర్మాణ పనులు చేపడతారన్నారు.



జువ్వాడి శివారులో స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలనకు వెళ్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయంలో బారులు తీరిన భక్తులు

శ్రావణమాసం ఆఖరి సోమవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



బోర్లం గ్రామంలో పూజలు చేస్తున్న భక్తులు



చిన్నకొడప్‌గల్ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చెన్నమ్మకోరిలో అన్నదానం



ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు



తాండూరు త్రిలింగేశ్వరాలయంలో..



పెద్దకొడప్‌గల్ పాప హరేశ్వర ఆలయంలో శివలీల అమృత పురాణం చెబుతున్న భజన మండలి సభ్యులు

పిచ్చి మొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

మాచారెడ్డి: ఎటు చూసినా సమస్యల కుప్పలే...విగ్రహం చుట్టూ పిచ్చి మొక్కలు అన్న శీర్షికన సోమవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఆస్మాబేగం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పైలాన్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

ఆధ్యాత్మికం

ఆది బసవేశ్వర ఆలయం దర్శించుకున్న నేతలు



బాన్సువాడ రూరల్: స్వయంభూలింగంగా ప్రసిద్ధి గాంచిన బోర్లం గ్రామంలోని ఆది బసవేశ్వర ఆలయంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు, జాతర మహోత్సవం, మహా అన్నదానం నిర్వహించారు. ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు అనంతరం ఆలయ పీఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్య ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మధ్యాహ్నం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వేర్వేరుగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ పీఠాధిపతి సోమాయప్ప స్వామి, గ్రామపెద్దలతో కలిసి సన్మానించి ఆశీర్వదించారు.

పంటకు పాత చీరలే రక్షణ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): పంటలను కాపాడుకోవడానికి రైతులు పాత చీరలే వాడుతున్నారు. చేతికి వచ్చిన పంటలు అడవి జంతువులు దాడి చేసి చేసి ధ్వంసం చేస్తాయని ముందు జాగ్రత్తగా పంటల చుట్టూ పాత చీరలను కడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో మొక్క జొన్న, పత్తి, సోయా, చెరుకు తదితర పంటలను కోతులు, అడవి పందులు గుంపులు–గుంపులుగా వచ్చి పంటలలో పడి ధ్వంసం చేస్తున్నాయి. చేసేదేమీ లేక ఉన్న పంటలనైనా కాపాడుకుందామని కామారెడ్డి, ఎల్లారెడ్డి, పిట్లం, బాన్సువాడ, గాంధారి, ఇందల్‌వాయి తదితర మండల కేంద్రాలలో జరిగే సంతలకు వెళ్లి పాత చీరలను కొనుగోలు చేసుకుంటున్నారు. తాడ్వాయి మండలం బ్రహ్మజీవాడి శివారులో మొక్కజొన్న పంటకు చుట్టూ పాత చీరలు కట్టి రైతులు ఇలా కాపాడుకుంటున్నారు.



బ్రహ్మజీవాడిలో పంట చుట్టూ కట్టిన పాతచీరలు

అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతి

భిక్కనూరు: మండలకేంద్రం సమీపంలోని గిద్ద దళితవాడలో ఉన్న పొట్టిగిని రాజయ్య, నర్సింలు వ్యవసాయభూమి వద్ద విద్యుత్‌వైర్లు వేలాడుతున్నాయి. వారం రోజుల క్రితం విద్యుత్ వైర్లు భూమిపై పడ్డాయి. ఈ విషయమై రైతులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రమాదం జరగక ముందే వైర్లను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాన్ని సరి చేయండి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): చందాపూర్ గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. చందాపూర్ నుంచి సంగోజీవాడికి వెళ్లే రోడ్డు అంచున మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఉందని, ఆదమరిచి ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలినట్లయితే విద్యుత్ షాక్ తగిలే అవకాశముందన్నారు. ట్రాన్స్‌కో అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని కోరారు.

నేడు కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్

బాన్సువాడ : ఈ నెల 29న క్రీడా దినోత్సవం పురస్కరించుకుని నేడు బాన్సువాడ మినీ స్టేడియంలో క్రీడాకారులకు కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు మినీ స్టేడియం నిర్వాహకులు నరేష్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులకు 29న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ హిందూభావాలను అనుసరించాలి

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా వీహెచ్‌పీ అధ్యక్షుడు నిత్యానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు హిందూభావాలను అనుసరించాలని అన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు గుమ్మల సత్యం, తమ్మల కృష్ణ, బొల్లిరాజు, నవీన్, పండరి, వినోద్ ఉన్నారు.

హిందువులు ఐక్యంగా ముందుకు సాగాలి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): హిందువులు ఐక్యంగా ముందుకు సాగాలని భాగ్యనగర్ క్షేత్ర సంఘటన్ మంత్రి సత్యం అన్నారు. సోమవారం రామారెడ్డిలో నిర్వహించిన వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దుష్ట శక్తులను అంతమొందించడానికి హిందువులు ఐక్యం కావాలన్నారు. వీహెచ్‌పీ ఏర్పాటై నేటికి 60 వసంతాలు పూర్తయయ్యాన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా నాయకులు నిత్యానందం, కృష్ణ, రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.